క్లుప్తంగా

వైఎస్సార్ సీపీని గెలిపించండి



కరవది క్రిస్టియన్‌పేటలో ఓట్లు అభ్యర్థిస్తున్న కృష్ణారెడ్డి

ఒంగోలు రూరల్: వైఎస్సార్ సీపీని మంచి మెజార్టీతో గెలిపించాలని కరవది సొసైటీ అధ్యక్షుడు వాకా కృష్ణారెడ్డి కోరారు. కరవది తూర్పు హరిజనవాడ, ఎస్సీకాలనీలో శనివారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఒంగోలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కరవది–కొప్పోలు రోడ్డు నిర్మించడంతో ఒంగోలు–కరవది మధ్య దూరం తగ్గిందన్నారు. కరవది క్రిస్టియన్‌కాలనీలో డ్రైనేజీ సౌకర్యం మెరుగుపరిచారన్నారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లు తెలిపారు. బాలినేనిని మళ్లీ గెలిపించాలని కోరారు.

ప్రతిఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలి

● డ్వామా పీడీ అర్జునరావు



ఉపాధి పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న డ్వామా పీడీ అర్జునరావు

మద్దిపాడు: ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తామంటూ వచ్చే ప్రతి ఒక్క కూలీకి పని కల్పించాలని డ్వామా పీడీ బి.అర్జునరావు తెలిపారు. శనివారం మద్దిపాడు మండలంలోని ఏడుగుండ్లపాడు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో పీడీ మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్లు ఇచ్చిన కొలతల మేరకు పనులు చేసి రోజుకు రూ.280కి తగ్గకుండా కూలి పొందాలని తెలిపారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ఉపాధి కోసం ఎవరు వచ్చినా వారికి పని కల్పించాలని, పని ప్రదేశాలలో నీడ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాగునీరు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఉపాధి హామీ పనులు ఉపయోగకరంగా ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి పనులు చేయాలని చెప్పారు. పీడీ వెంట ఏపీడీ వెంకటస్వామి, ఏపీఓ ధనంజయ, టెక్నికల్ ఇంజినీర్ కిషోర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రాజ్యాంగేతర శక్తులను ఓడించండి

ఒంగోలు: రాజ్యాంగేతర శక్తులను ఓడించేందుకు దళితులు, గిరిజనులు ఐక్యం కావాలని దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు పిలుపునిచ్చారు. జగనన్న దళితులకు, గిరిజనులకు చేసిన మేలు, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన కరపత్రాల పంపిణీ అనంతరం శనివారం స్థానిక దళిత సంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. టీడీపీ కూటమి, కాంగ్రెస్ కూటములు అమలుకాని, మోసపూరిత హామీలతో మనముందుకు వస్తున్నారని, వారిని ఓటుహక్కుతో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు ఎత్తివేయాలని మోదీ యత్నిస్తుంటే.. వారితో టీడీపీ, జనసేనలు జతకట్టడం బాధాకరమన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్, బీజేపీలతో జతకట్టిన వారికి గుణపాఠం చెప్పాలంటే వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ఒంగోలు అభివృద్ధికి, ప్రజానీకానికి ఎనలేని సేవలందించిన బాలినేని శ్రీనివాసరెడ్డిని, డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరాన్ని గిరిజనులు, దళిత కాలనీల్లో వివరించామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రా బంగారం, మాల యువసేన జిల్లా అధ్యక్షుడు సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు చిన్నా, మాదిగ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్కెపోగు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు శంకర జయంతి వేడుకలు

ఒంగోలు మెట్రో: ఎర్రన సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పది గంటలకు స్థానిక లాయర్‌పేట సాయిబాబా గుడి ఎదురు వీధిలోని హరే రామ బిల్డింగ్ వద్ద జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు పరిషత్ అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్ తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు పొన్నూరు శ్రీనివాసులు, చిలకపాటి రంగారావు, ప్రముఖ సాహిత్యవేత నెమ్మాని సీతారామమూర్తి తదితరులు పాల్గొని శంకరాచార్య ఆర్షధర్మ సేవల గురించి ఉపన్యసిస్తారని చెప్పారు. ధార్మిక జిజ్ఞాసులందరూ పాల్గొని శంకరాచార్యస్వామి ఆశీస్సులు అందుకోవాలని కోరారు.

మత్స్యకారులకు మేమున్నాం

● ఒక్క పల్లెపాలెం గ్రామంలోనే రూ.33.20 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేశాం
● వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి
● ఏ కష్టమొచ్చినా అండగా ఉండి ఆదుకుంటాం
● ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హామీ
● కొత్తపట్నం మండలంలో రోడ్ షోకు ప్రజల బ్రహ్మారథం



రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

కొత్తపట్నం: గత ఐదేళ్లగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు ఎంతో మేలు చేశామని, తమది మత్స్యకారుల ప్రభుత్వమని ఆ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి, ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చివరి రోజు కొత్తపట్నం మండలంలోని సంకువారిగుంట నుంచి కె.పల్లెపాలెం వరకు రోడ్ షో నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు అడుగడుగునా టెంకాయలు కొట్టి గుమ్మడికాయలతో దిష్టి తీసి పూల వర్షం కురిపిస్తూ పూలమాలలు, శాలువాలోత సన్మానిస్తూ స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంటి ముందు మహిళలు బాలినేనికి హారతులిచ్చారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో గత ప్రభుత్వం రూ.4 వేలు ఇస్తే.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.10 వేలకు పెంచి ఆదుకోవడం జరిగిందన్నారు. డీజిల్ సబ్సిడీ టీడీపీ ప్రభుత్వంలో రూ.7 ఉంటే.. దానిని తమ ప్రభుత్వంలో రూ.9కి పెంచినట్లు చెప్పారు. వేట సమయంలో ప్రమాదశావత్తూ మరణిస్తే రూ.10 లక్షల బీమా ఇచ్చే స్కీమ్‌లు పెట్టడం జరిగిందన్నారు. బోట్లు, వలలు, ఇంజిన్లను సబ్సిడీపై ఇచ్చి మత్స్యకారులు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ఎంతో అండగా నిలిచిందన్నారు. ఒక్క పల్లెపాలెం గ్రామంలోనే సంక్షేమ పథకాల ద్వారా రూ.33.20 కోట్ల నిధులను ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు బాలినేని వెల్లడించారు. ఈ పథకాలన్నీ ఇలాగే కొనసాగాలంటే అందరూ వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులు.. ఆలయాల్లో పూజలు...

కొత్త, పాత సంకువారిగుంటలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి బాలినేని నివాళులర్పించారు. కొత్తపట్నం ఎస్సీకాలనీలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి కె.పల్లెపాలెంలో రోడ్ షో కొనసాగింది. ముందుగా రాములవారి ఆలయంలో పూజలు చేశారు. సౌత్, నార్త్, ఉత్తర పల్లెపాలెంలో తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బంగారమ్మ, ఆంజనేయస్వామి విగ్రహం, రాములవారి గుడిలో పూజలు చేశారు. కె.పల్లెపాలెం దారులన్నీ జనంతో కిక్కిరిశాయి. డీజే పాటలకు మహిళలు చిందేసి సందడి చేశారు. సీఎం జగన్, ఎమ్మెల్యే బాలినేనిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, జెడ్పీటీసీ సభ్యురాలు సైకం లక్ష్మీశారద, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు, మూడు జిల్లాల మత్స్యకార కార్మిక సంఘ అధ్యక్షుడు గొల్లపోతు నాగార్జున, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, మాజీ ఎంపీపీలు వాయల మోహన్‌రావు, బలగాని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు విశ్వనాథపల్లి ఆనంద్‌రావు, కసుకుర్తి సుబ్బరత్నమ్మ, కె.పల్లెపాలెం వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సంకే మురళి, కొక్కిలగడ్డ మూలయ్య, పెద్దసింగు వెంకట్రావు, చాపల రత్తయ్య, శివ, దుగ్గిరాల విజయ్ కుమార్, కె.వెంకట్రావు, డి.కొండలరావు, సురేంద్ర, సుదర్శ బాలకోటయ్య, కసుకుర్తి రవి, లీలామోహన్, మురళి, చెక్కా రత్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



భారీగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు

ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తేనే సంక్షేమం



మామిడిపాలెంలో ఓ వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న బాలినేని శచీదేవి, మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి

● ఎన్నికల ప్రచారంలో బాలినేని శచీదేవి

ఒంగోలు అర్బన్: వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి శచీదేవి ప్రజలను కోరారు. శనివారం ఒంగోలు 31వ డివిజన్‌లో కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మేయర్ గంగాడ సుజాతతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. బాలినేని శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఎంపీగా గెలిపించడం ద్వారా జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుంటేనే ఇంటింటికి సంక్షేమ పథకాలు అమలవుతాయని, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఒంగోలు నగర అభివృద్ధి బాలినేనితోనే సాధ్యమని, ఇచ్చిన మాట మేరకు పేదలకు ఇళ్ల స్థల పట్టాలిచ్చిన బాలినేనికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు స్వరూప్, గుంజి ఏడుకొండలు, రత్తయ్య, మల్లికార్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలి



ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న ఆళ్ల రవీంద్రరెడ్డి, నాయికులు

ఈతముక్కల (కొత్తపట్నం): సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా శనివారం రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈతముక్కల పంచాయతీ కార్యాలయం నుంచి బ్యాంక్ బజారు, బస్టాండ్ సెంటర్, శివాలయం వీధి వరకు ర్యాలీ సాగింది. బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పేద వాడికి, మధ్యతరగతి వారందరికీ మేలు జరిగిందన్నారు. ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఎదగటం, స్థిరపడటం చూస్తున్నామన్నారు. మళ్లీ ఐదు సంవత్సరాలు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్‌ను సీఎం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తుమ్మ పుల్లయ్య, సుబ్బారావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నాం

● కలెక్టర్ దినేష్‌కుమార్

దర్శి: పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్నీ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం దర్శి నియోజకవర్గానికి చెందిన స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంగా ఏర్పాటు చేసిన మోడల్ స్కూల్‌ను ఆయన సందర్శించారు. ఆదివారం ఇక్కడి నుంచి పోలింగ్ సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు డిస్ట్రిబ్యూట్ చేసేందుకు అధికారులు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రాంగణంలో ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రాంగణంలోకి వచ్చే సిబ్బందికి పూర్తి స్థాయి అవగాహన ఉండేలా సైన్ బోర్డులు, బారికేడ్‌లు, సీటింగ్, పబ్లిక్ అడ్రసింగ్ సింగ్ సిస్టం ప్రక్రియ పూర్తిస్థాయిలో ఉండేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిబ్బందికి భోజన సదుపాయాలు, వాహనాల పార్కింగ్, ఇతర అంశాలపై అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత పరంగా కేంద్ర బలగాలతో పాటు ట్రైనీ ఐపీఎస్‌లను కూడా ఇక్కడ విధుల్లో కేటాయిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామగ్రిని సిబ్బంది తీసుకెళ్లేటప్పుడు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన చెక్ లిస్టును అనుసరించాలని ఆయన స్పష్టం చేశారు. రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.

మొక్కలు నాటితే అందరికీ ఆరోగ్యం

● జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాదేవి



దుర్గాదేవిని అభినందిస్తున్న యూనియన్ నాయకులు

ఒంగోలు టౌన్: ప్రపంచ పర్యావరణంలో సంభవిస్తున్న పెనుమార్పుల నుంచి సురక్షితంగా బయటపడేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాదేవి అన్నారు. శనివారం రిమ్స్ ప్రాంగణంలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరిత ప్రకాశం సాధించడానికి ప్రతిఒక్కరూ చెట్లు పెంచాలని సూచించారు.

యూఏహెచ్‌ఎంయూ అభినందనలు...

జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన దుర్గాదేవిని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (యూఏహెచ్‌ఎంయూ) నాయకులు అభినందించారు. రాష్ట్ర కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.నాగేశ్వరరావు, కె.శ్రీధర్‌బాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో సర్వజన ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు జీపు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

మార్కాపురం: పోలీసు జీపు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన శనివారం సాయంత్రం మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులోని పెద్ద వాటర్ ట్యాంకు వద్ద జరిగింది. ఒక పోలీసు అధికారి వాహనం డ్రైవర్ తన వాహనాన్ని నడుపుకుంటూ తర్లుపాడు రోడ్డు వైపునకు వెళ్తుండగా వాటర్ ట్యాంకు వద్ద సందులో నుంచి వస్తున్న పెరుమాళ్ల కాశీరావును పోలీసు వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఒంగోలుకు తరలించారు.

అక్రమ మద్యం కేసులో ఐదుగురు అరెస్టు

● 51 మద్యం బాటిళ్లు, 40 లీటర్ల సారా స్వాధీనం



స్వాధీనం చేసుకున్న బెల్లం ఊటతో సెబ్ అధికారులు

మార్కాపురం టౌన్: మార్కాపురం సెబ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి మార్కాపురం మండలంలో అక్రమ మద్యం, నాటుసారా విక్రయదారులపై దాడి చేసి నాలుగు కేసుల్లో ఐదుగురిని అరెస్టు చేసినట్లు శనివారం తెలిపారు. సెబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. మార్కాపురం మండలం చింతగుంట్ల గ్రామానికి చెందిన ఎస్. కృష్ణారెడ్డి వద్ద ఉన్న 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మార్కాపురం మండలం ఇడుపూరు గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో సీహెచ్ ప్రభాకర్ వద్ద నుంచి 22 క్వార్టర్ బాటిళ్లు, మార్కాపురం మండలం మన్నెవారిపల్లి గ్రామానికి చెందిన వల్లభనేని వెంకటనారాయణ నుంచి 14 క్వార్టర్ బాటిళ్ల మద్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తుండటంతో వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన నల్లపాటి చిన్నగురుమూర్తి, పెద్దారవీడు మండలం చెంచుకాలనీకి చెందిన కుడుముల పెద్దయ్య వద్ద నుంచి 40 లీటర్ల నాటుసారా, 1600 లీటర్ల బెల్లపు ఊటను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. దాడుల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

బాలినేనిని గెలిపిస్తేనే ఒంగోలు అభివృద్ధి



26వ డివిజన్ ద్వారకానగర్‌లో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న బాలినేని శ్రీకావ్య

● ఆరోసారి గెలిచి సిక్సర్ కొట్టేందుకు ఆయనకు అవకాశం ఇవ్వండి
● బాలినేని కోడలు శ్రీకావ్య పిలుపు

ఒంగోలు: ఒంగోలును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి తన మామయ్య, ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని ఆయన కోడలు శ్రీకావ్య ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నగరంలోని 26వ డివిజన్‌లో ఇంటింటికి తిరిగారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆరోసారి బాలినేనిని గెలిపించి సిక్సర్ విజయం సాధించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 26వ డివిజన్‌లో బాలినేని సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. మరింత అభివృద్ధి జరగాలంటే బాలినేనిని మళ్లీ గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై నొక్కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు సెంటర్‌లోని ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సెంట్రల్ కేఫ్ నుంచి ఏనుగుచెట్టు వరకు ప్రచారం నిర్వహించారు. 26వ డివిజన్ అధ్యక్షుడు జాజుల కృష్ణ, డివిజన్ ఇన్‌చార్జి కఠారి ప్రసాద్, కో ఆర్డినేటర్ మనోజ్‌కుమార్, డివిజన్ ఇన్‌చార్జి వేమూరి శ్రీనివాసులు, ఒంగోలు సూపర్‌బజార్ చైర్మన్ తాతా బదరీనాథ్, ఆరామక్షేత్రం చైర్మన్ మునగా కృష్ణారావు, అమరా శ్రీను, కృష్ణవేణి, రమణమ్మ, మిరియం పద్మ, మాజీ వలంటీర్లు వెంకటేష్, జాజుల హరిత, నాగమణి, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

49వ డివిజన్‌లో...

ఒంగోలు సెంట్రల్: ప్రజా సేవకుడు, నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి పరితపించే ఒంగోలు ఎమ్మెల్యే, తన మామయ్య బాలినేని శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోడలు బాలినేని శ్రీకావ్య కోరారు. 49వ డివిజన్‌లో శనివారం మహిళలతో మమేకం – స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని బాలక్రిష్ణాపురం, మఠం బజారు వీధుల్లోని నివాసాలకు వెళ్లి ఒంగోలు నియోజకవర్గంలో బాలినేని చేసిన అభివృద్ధిని వివరించారు. మన ఒంగోలు–మన వాసన్న కరపత్రాలు అందిస్తూ ఒంగోలులో బాలినేని చేసిన అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఎంతో పోరాడి పేదలకు ఇళ్ల స్థలాలు అందించారని గుర్తు చేశారు. శ్రీకావ్యకు డివిజన్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కార్పొరేటర్ అంగిరేకుల గురవయ్య, పార్టీ ఇన్‌చార్జి తాళ్లపాలెం శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు గాలం సుబ్బారావు, నాయకులు కసిబిసి నాగేశ్వరరావు, కందూరి పుల్లారెడ్డి, సూరసారి నర్సారెడ్డి, బత్తుల కాశయ్య, దాకా రాఘవరెడ్డి, బలరామ్‌కృష్ణయాదవ్, గోపిదేశి నాగేశ్వరరావు, వీరనారాయణ, శ్రీనివాసరెడ్డి, దిలీప్ కుమార్, హరి, అంగిరేకుల బాలగురవయ్య, మల్లికార్జున్, జయరాం, షేక్ గౌస్ నాయబ్‌రసూల్, అంగిరేకుల నాగేశ్వరరావు, కుర్ర గురు సత్యం, మళ్లీబోయిన వెంకటేష్, కసిబిసి వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఉలిచి గ్రామంలో...

ఒంగోలు రూరల్: మండలంలోని ఉలిచి గ్రామంలో బాలినేని శ్రీకావ్య శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. ఒంగోలు మండలంలోని గ్రామాల్లో బాలినేని పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. ముందుగా స్థానిక నాయకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చుంచు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మన్నె శ్రీనివాసరావు, రాఘవరావు, కన్వీనర్ సోమశేఖర్, పేరకం సుబ్బారావు, దార్ల బాబూరావు, మేడికొండ కోటేశ్వరరావు, గుండాయపాలెం పేతురు, బాబులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చంద్రబాబును చిత్తుగా ఓడిద్దాం

● ప్రస్తుత ఎన్నికల్లో దళితుల సత్తా చాటుదాం
● దళిత ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు



విలేకరులతో మాట్లాడుతున్న వెంగళరావు

మద్దిపాడు: ప్రస్తుత ఎన్నికల్లో దళితుల పట్ల వివక్ష చూపే చంద్రబాబును చిత్తుచిత్తుగా ఓడించి మన సత్తా చాటుదామని దళిత ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు పిలుపునిచ్చారు. శనివారం మద్దిపాడులోని పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. టీడీపీ కూటమి, కాంగ్రెస్ కూటములు సాధ్యం కాని మోసపూరిత వాగ్దానాలతో మన ముందుకు వస్తున్నాయని, వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు ఎత్తివేయాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అటువంటి మోదీతో జత కట్టిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు మనపై పెత్తనం చేయడానికి వస్తున్నారని, వారిని మన ఓటుతో తరిమికొడదామని పిలుపునిచ్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యేగా మేరుగు నాగార్జునను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని తద్వారా మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. మద్దిపాడులోని పలు గ్రామాల్లో దళిత, గిరిజనవాడలలో ఇంటింటికి తిరిగి వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పత్రా బంగారం, మాల యువసేన జిల్లా అధ్యక్షుడు మేడికొండ విద్యాసాగర్, మాదిగ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్కెపోగు వెంకట్రావు, వైఎస్సార్ సీపీ నాయకుడు దుడ్డు వినోద్, తదితరులు పాల్గొన్నారు.

జామాయిల్ తోటకు మంటలు



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

సింగరాయకొండ (మర్రిపూడి): ప్రమాదవశాత్తు జామాయిల్ తోటలో మంటలు చెలరేగటంతో తగలబడ్డ సంఘటన శనివారం జరిగింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే టంగుటూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వటంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. ఇన్‌చార్జి ఫైర్ అధికారి సీహెచ్ బంగారుబాబు, హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, కానిస్టేబుల్ కిషోర్ పాల్గొన్నారు.